
తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, జనవరి 07, 2025 | సంపుటి-1 సంచిక-27 పేజీలు - 10
The Largest Readers Local Digital




## పంచాయతీపై యువత నజర్!

2

### రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న యువత

- వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏర్పాట్లు
- సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి..
- గ్రామాల్లో విస్తృత పర్యటనలు
- బాధితులకు పరామర్శలు, ఆర్థిక సాయాలు..
- శుభకార్యాలకు హాజరు
- జనం దృష్టిలో పడేందుకు నానా పాట్లు

యువతరంలో రాజకీయాలపై ఆసక్తి పెరుగుతోంది. పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేయడానికి పలువురు ఉత్సాహం చూపుతున్నారు. సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. శుభకార్యాలకు హాజరవుతూ జనం దృష్టిలో పడేందుకు నానా పాట్లు పడుతున్నారు.. ఉమ్మడి మెదక్ జిల్లాలోని దాదాపు అన్ని గ్రామ పంచాయతీలో ఈసారి యువత పోటీ చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



2

## అనాథకు చేయూత

సిరి ఎఫెక్ట్

- దుప్పట్లు, నగదు అందజేత
- ప్రభుత్వం పునరావాసం కల్పించాలి
- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు

అనాథలు, నిరాశ్రయులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ రామాయంపేట పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు తెలిపారు. సిరి దిన పత్రికలో సోమవారం ప్రచురించిన అభాగ్యులను ఆదుకునేదెవరు? అనే శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించి.. అనాథ విజయకు దుప్పట్లు, రూ.వెయ్యి నగదును అందజేశారు.

- రామాయంపేట, (సిరిన్యూస్)



10

## సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

- ప్రాణం తీసిన కుటుంబ కలహాలు
- అనాథలుగా మారిన చిన్నారులు
- అమీన్‌పూర్‌లో విషాదచాయలు

## మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

- జాతరలు, ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి
- తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి
- నీలం మధు ముదిరాజ్

10



## చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలి

- ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి కోమటిరెడ్డి రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చాలి
- జేఏసీ చైర్మన్ వకుళ భరణం నరసయ్య పంతులు

9

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి

- ఎలాంటి పొరపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- జిల్లాలోని ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

10

## ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

- అసెంబ్లీ ఎన్నికల హామీ మేరకు రైతు భరోసా
- భూమిలేని పేదలకు రూ. 12వేలు
- అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు
- జనవరి 26 నుంచి అమలు
- రైతు వ్యతిరేక చట్టాలు తెస్తున్న బిజెపి
- బిజెపి-బిఆర్ఎస్ దొందు దొందే
- తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి.. అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

10

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంను రాజకీయంగా ఇబ్బంది పెడుతూ ఒకే ఎజెండా కలిగిన బిజెపి-బిఆర్ఎస్ దొందు దొందే అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రాధాన్యత పథకాలు కల్పిస్తున్నామని.. ఈ మేరకు తెలంగాణ రైతులకు గత ఎన్నికల హామీ మేరకు రైతు భరోసా.. భూమిలేని పేదలకు 12వేలు.. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు జనవరి 26 నుండి అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

- హుస్నాబాద్, (సిరి న్యూస్)



# పంచాయతీపై యువత నజర్!

## రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న యువత



- వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏర్పాట్లు
- సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి

(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్) : పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసి సుమారు ఏడాది కావస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వస్తాయన్న అంశంపై ఇప్పటికీ స్పష్టత లేకపోయినా.. సర్పంచ్‌లుగా పోటీ చేయాలని పలువురు ఆసక్తి చూపుతున్నారు. చాలా గ్రామాల్లో రాజకీయ చైతన్యం ఉన్నవారు ముందస్తుగానే ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. ఆరేడు నెలలుగా సేవా కార్యక్రమాలతో జనంలో ఉంటున్నారు. వినియక చవితి ఉత్సవాల సమయంలో యువజన సంఘాలు, కుల సంఘాలకు వినాయక విగ్రహాలను కొనివ్వడానికి పోటీ పడ్డారు. దుర్గానవరాత్రుల సమయంలోనూ పలువురు అమ్మవారి విగ్రహాల కొనుగోలుకు, మండపాలకు చందాలు ఇచ్చారు. గ్రామాలలో ఎవరైనా చనిపోతే చాలు అక్కడికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించడం, అంత్యక్రియ ల్లో పాల్గొనడం ద్వారా వారికి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన వారు చనిపోతే ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఫంక్షన్లు, పెళ్ళి ళ్లకు తప్పనిసరిగా హాజరవుతున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు తమ మద్దతు అభ్యర్థులను రంగంలోకి దించేందుకు ఇప్పటి నుండే కసరత్తు చేస్తున్నారు. నేతలు ముందస్తుగా సందడి చేస్తుండడంపై ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

### ఫ్లెక్సీలతో హల్‌చల్...

ఎన్నికలే లక్ష్యంగా ఆశావహులు పావులు కదుపుతున్నారు. ఇప్పటి నుంచే జనంలో ఉండడం ద్వారా ఎన్నికల్లో సత్తా చాటాలని ఆరాటపడుతున్నారు. పండగల సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసే ఫ్లెక్సీలు కడుతున్నారు. సందర్భానికి తగినట్లుగా రోడ్ల వెంట రకరకాల ఫ్లెక్సీలు తయారు చేయించి అందరి దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.

### రిజర్వేషన్ ఖరారు కోసం ఎదురుచూపులు...

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తితో ఉన్నవారంతా ఎన్నకల షెడ్యూల్‌తో పాటు రిజర్వేషన్ల ప్రకటన కోసం ఎదురుచేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ ఓటర్లు ఎక్కువగా ఉన్నందున తమకు రిజర్వేషన్ అనుకూలంగా వస్తుందన్న ఆశతో చాలా మంది ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు.



# దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ అమలు పరచాలి

- పెన్షన్ ప్రతి నెల 1 నుంచి 5వ తేదీలోపు పడేలా చూడాలి
- దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**సిద్దిపేట, జనవరి 6 సిరి న్యూస్ :** సిద్దిపేటలోని పాత బస్టాండ్ ముందు దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సమస్యలు అయినటువంటి దివ్యాంగులకు వెంటనే రూ.6000 పెన్షన్ అమలుపరచాలి 12 నెలల నుండి ఆపేసిన 2000 రూపాయలకు కూడా జమతో కలిపి జనవరి నెలలో మొత్తం డబ్బు మా ఖాతాల్లో పడేదాకా ఏమి ఊరుకోం. అలాగే దివ్యాంగులకు సకాలంలో పింఛన్లు అందక ఒక ఇంట్లో భార్య భర్తలైన ఇద్దరు దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి నెల ఫస్ట్ తారీకు నుండి మొదలు ఐదో తారీకు లోపు పడేలా చూడాలి దివ్యాంగులకు గతంలోనే బస్సు పాస్ లో హాఫ్ టికెట్ ఉండడం కారణంగా అదే కార్డు ని పూర్తి ఫ్రీ కార్డుగా మాకు సదుపాయం చేయాలి 2016 సెక్షన్ 92 పటిష్టంగా అమలు చేయాలి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించాలి అలాగే స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేద దివ్యాంగులకు ఇంటి నిర్మాణం చేయించి సకలాంగుల కన్నా ఎక్కువ మొత్తాన డబ్బులు ఇవ్వాలి ప్రతి బస్సులో దివ్యాంగులకు ఒక సీట్ కేటాయించాలి బ్యాంక్ బ్లాక్ పోస్టు వెంటనే భర్తీ చేయాలి సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని గుర్తించట్లేదు దివ్యాంగుల రాష్ట్ర కార్పొరేషన్ ముత్తినేని వీరయ్య గారు ప్రతినెల ఒక జిల్లాకు వెళ్లి దివ్యాంగుల సాధకబాధలు తెలుసుకోవాలి దివ్యాంగులపై దాడులు జరుగుతున్నాయి కావున ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో మేము పెట్టే కేసు పెట్టిన కేసు లాగా కాకుండా శూన్యంగా పరిశీలించి నిందితులను అరెస్టు చేయాలి అని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ అన్నారు ఈ కార్యక్రమంలో దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట సురేష్ దుబ్బాక టౌన్ ప్రెసిడెంట్ గడ్డమీది లక్ష్మణ్ దుబ్బాక డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షులు పిట్ల బాబు లచ్చపేట రాకేష్ మహిళా విభాగంలో మహిళా అధ్యక్షురాలు గొడుగు సరూప ఉపాధ్యక్షురాలు సంతోష నర్సింలు సువర్ణ ప్రధాన కార్యదర్శి రాజేష్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి లు పాల్గొన్నారు.



# అనాథకు చేయూత!

- దుప్పట్లు, నగదు అందజేత
- ప్రభుత్వం పునరావాసం కల్పించాలి
- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు

సిరి ఎఫెక్ట్

రామాయంపేట, జనవరి 6(సిరి న్యూస్): అనాథలు, నిరాశ్రయులకు అండగా ఉంటామని, వారికి పునరావాసం కల్పించడానికి శాయశక్తులా కృషి చేస్తామని బీఆర్ఎస్ రామాయంపేట పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు తెలిపారు. సిరి దినపత్రిక లో సోమవారం ప్రచురించిన అభా గ్యులను ఆదుకునేదెవరు..? అనే శీర్షికన ప్రచురించిన కథనానికి బీఆర్ఎస్ నాయకులు స్పందించారు. ఈ మేరకు అనాథ విజయకు దుప్ప ట్లు, రూ.వెయ్యి నగదును అందజేశారు. రామాయంపేట పట్టణంలో రోడ్లమీద జీవనం గడుపుతున్న అనాథలను గుర్తించి వారికి పునరావాసం కలిగేలా కృషి చేస్తామని గజవాడ నాగరాజు తెలిపారు. గతంలో కూడా ఒంటరి మహిళకు ఆమెకు చెందిన స్థలంలో సొంత ఖర్చులతో ఇల్లు నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి అనాథలను, నిరాశ్రయులను గుర్తించి వారిని ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతల యాదగిరి, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నీళ్లు లేక వెలవెల పోతున్న చెక్ డ్యాం

## ఆందోళనకు గురవుతున్న రైతులు

**వెల్దుర్తి జనవరి 6 సిరి న్యూస్:** వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్న శంకరంపేట్ వెల్దుర్తి మండలాల మధ్యలో నుంచి పారుతున్న పసుపేరు వాగులో నిర్మించిన చెక్ డ్యాములు ఒకచోట నిండుగా మరోచోట నీళ్లు లేక బోసిపోతున్న చెక్ డ్యామ్ సుమారు 600 ఎకరాలకు నీరును అందించే చెక్ డాం లో నీరు లేక బోసిపోతుంది అదే పస్ పేరు వాగుపై ఆరెగూడెం గ్రామపంచాయతీ దగ్గర గల చెక్ డ్యాములో నీటితో నిండుగా ఉండడం గ్రామ రైతులని ఆందోళన గురిచేస్తుంది. ఒకవైపు నాట్లు వేయడం సమయం రావడంతో చెక్ డ్యామ్లో నీరు ఇంకిపోవడంతో చుట్టుపక్కల రైతులు ఆందోళనకు గురవుతున్నారు మొన్నటి వరకు నిండుకుండలా ఉన్న చెక్ డ్యాము ఒకేసారి నీరు మొత్తం ఇంకిపోవడంతో చుట్టుపక్కల రైతాంగం వరి నాట్లు వేస్తే పంట పండుతుందా లేదా అని భయాందోళనలు చెందుతున్నారుఇట్టి విషయమై మండల ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ను వివరణ కోరగా ఎందుకలా జరిగిందో చూస్తున్నామని ఏమైనా లీకేజీ ఉన్నాయని చూస్తున్నామని మీడియాతో తెలపడం జరిగింది కానీ చుట్టుపక్క రైతాంగం మాత్రం డ్యాంలో నీళ్లు లేకపోవడంతో వరినట్లు విషయమే ఆందోళన చెందుతున్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి రథమహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్ తనయుడు సాయినాథ్

**సంగారెడ్డి, జనవరి 6 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వెంకటేశ్వర స్వామి రథమహోత్సవంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు .సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి, వైకుంఠపురం ఆలయం వరకు రథోత్సవం కొనసాగుతుంది.. మహిళల కోలాటం, నృత్యాలు, వివిధ దేవత రూపంలో వేషధారణ ప్రత్యేక ఆకాశనీయంగా నిలిచాయి.రథ మహోత్సవంలో పాల్గొన్న చింతా సాయినాథ్, ప్రత్యేక పూజలు నిర్వహించారు .. ప్రధాన అర్చకులు వరదాచార్యులు ఆశీర్వచనాలను అందజేసి ప్రసాదాన్ని అందజేశారు.

## బైపాస్ రోడ్డుతో
# 'ఖేడ్' మరింత అభివృద్ధి

**తొలగనున్న ట్రాఫిక్ ఇబ్బందులు**

**నూతన ఫార్మేషన్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, జనవరి 6 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని కాంజీపూర్ రోడ్డు వయ వెంకటేశ్వర దేవాలయం దగ్గర నుండి నారాయణఖేడ్ ఆర్టీసీ బస్సు డిపో డి.ఎస్.పి కార్యాలయం హైదరాబాద్ రోడ్డు ను కలిపే బైపాస్ రోడ్డుకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది మరియు ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణ ఖేడ్ పట్టణంలో చాలావరకు ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉంటాయని ప్రజలకు కూడా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం సులభతరం అవుతోందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే నారాయణఖేడ్ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితమే టియుఐఎఫ్డిసి. ద్వారా 20 కోట్ల నిధులతో డ్రైనేజీ కాలువలు , సిసి రోడ్ల నిర్మాణ కోసం శంకుస్థాపన చేసి పనులను కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ రోడ్డు కొరకు భూమిని ఇచ్చినందుకు రైతులకు మరియు ఈ ప్రాంత ప్రజలకు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా కృషి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం భూమిని ఇచ్చిన రైతులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించడం జరిగింది.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు అందజేసిన నారాణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, జనవరి 6 (సిరి న్యూస్)** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ పటోళ్ల సంజీవ్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కు లను అందజేశారు. సోమవారం సిర్గ పూర్ మండల పరిధిలోని జీవుల తండ నివాసి శ్రీనివాస్ కు రూ.60వేలు, నాగలగిద్ద మండల పరిధిలోని ఇరాక్ పల్లి గ్రామ నివాసి ఈశ్వర్ కురూ.50వేలు,నిజాంపేట్ మండల పరిధిలోని జంబి కుంట గ్రామ నివాసి సాయి రెడ్డి కి 60.000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహేర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, విట్టల్ రావు పాటీల్ మాజీ సర్పంచ్, నరసప్ప మాజీ ఎంపీ టీసీ, రఘుపతి రెడ్డి,మల్లేశం మాజీ ఎంపీపీ,శంకరయ్య స్వామి, పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి మంచి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి**




**నారాయణఖేడ్, జనవరి 6(సిరి న్యూస్):** సిర్గాపూర్ మండల కేంద్ర పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు నూతన 108 అంబులెన్స్ ను ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి లో ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ల బుక్కును పరిశీలించారు. తర్వాత రోగుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్యం క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం పట్ల ఎంతో శ్రద్ధతో ప్రతి ఒక్క పేదవాడికి మంచి వైద్యం అందించాలని ఒక గొప్ప సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి వైద్య సిబ్బందికి గ్రామాల నుండి అమాయకమైన ప్రజలు ఆసుపత్రికి వస్తుంటారు. వారిని ప్రేమతో పలకరించి సరైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచన చేయడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు యాదవ రెడ్డి, మాజీ సర్పంచ్ ,మహేశ్వర్ సెట్ ,సల్మాన్, జ్ఞానేశ్వర్, విఠల్ రావు, పీరప్ప మాజీ ఎంపీటీసీ, సుభాష్, సాయిలు, లక్ష్మయ్య, అనంత్ రెడ్డి, శుభాష్, జైరాజ్, ముఖ్య నాయకులు మరియు ఆసుపత్రి వైద్యులు 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక

- ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతోంది
- ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు రూ. 5లక్షల సహాయం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జనవరి 6 (సిరి న్యూస్)** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టారని, పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగ ణంలో.. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ నమూనా గృహ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం కలిగి ఉన్న నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయల సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ హౌసింగ్ పీడీ చలపతిరావు, ఎంపీడీవో యాదగిరి, డి ఈ రవీందర్, ఏఈ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్,పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు




**నారాయణఖేడ్, జనవరి 6 (సిరి న్యూస్)** నా రాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమ వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ న్యాయవాది డొవూర్ గ్రామానికి చెందిన సంగన్న, బంజారా సేవా లాల్ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ చౌహాన్ జన్మదిన వేడుకల సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, వారి డిసిసి ప్రధాన కార్యదర్శి సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి . వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తహేర్,రాజేష్ చౌహాన్ కౌన్సిలర్,పండరి రెడ్డి, పండరీనాథ్ పాటిల్,మాజీ ఎంపీ టీసీ,నర్సింలు,దీపక్ రెడ్డి యువ నాయకులు,ఆకాశ్ పాటిల్ మానూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,బండారి సాయిలు,శ్రీనివాస్ నాయక్,వెంకట్ నాయక్, పాల్గొన్నారు

# శివంపేటలో అభివృద్ధి పనులపై గ్రామసభ



**శివంపేట్ జనవరి 6 (సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పనులపై స్పెషల్ ఆఫీసర్ కమలాద్రి చారి ఆదేశం మేరకు గ్రామ కార్యదర్శి రమాదేవి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్, మాజీ వార్డు సభ్యులు, బాసంపల్లి పోచ గౌడ్, కమలయ్య గారి లక్ష్మీనారాయణ, వంజరి కొండల్ ,గ్రామ తెరాస సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు ముద్దగల రాజు ముదిరాజ్, గ్రామపంచాయతీ కారోబార్ భాస్కర్, మరియు పారిశుద్ధ కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు గ్రామసభలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయం ముట్టడి



**సంగారెడ్డి , జనవరి 6 (సిరి న్యూస్)** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ను అవమానించిన తీరుకు నిరసనగా మాల మహానాడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బిజెపి కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ఈ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి జనార్ధన్,రవీందర్,గోపాల్ విజయరావ్,అనంతయ్య, పురుషోత్తం విశ్వనాథం ఆకాష్, దిలిపకుమార్,కర్ణాకర్ ,ధనరాజ్, ఉదయ్ సదానందం మారుతి బీమ్ సేన ధనరాజ్ ప్రజా సంఘాల జేఏసీ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్




**రామాయంపేట , జనవరి 6 ( సిరి న్యూస్ )** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఓబీసీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురిచేసిందన్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ప్రకటించిన పథకాలు ఏమైనా అమలు చేశారా తెలంగాణ రాష్ట్రంలోని కులాల విషయాలు తప్ప వేరే విషయాలు చాలా తెలుసుకున్న ప్రభుత్వం నేటికీ ఏ విధంగా వారికి లాభం చేయాలని అనుకుంటున్నారని అన్నారు.అలాగే కుటుంబ సర్వే పేరిట ప్రజలను తికమక పెడుతూ సంఘక్షేమ పథకాలను ఎగవేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. తిరిగి ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరుస్తారో వివరించవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదన్నారు.అదేవిధంగా మేము ఈరోజు రామాయంపేట మండలంలో ఓబీసీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ రామాయంపేట మండలం ఓబిసి మోర్చా అధ్యక్షులు బక్కయ్య గారి యాదగిరి, ఇప్ప రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- లబ్ధిదారురాలు నాగమణికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**శివంపేట్ జనవరి 6 సిరి న్యూస్** నర్సాపూర్ నియోజకవర్గం పెద్ద గొట్టిముక్కల గ్రామానికి చెందిన నాగమణికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.19,500 చెక్కును నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో శివంపేట బీఆర్ఏస్ నాయకులు, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,చంద్రకళ శ్రీశైలం గౌడ్,ముద్దగళ్ల రాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్గీవన్, హనుమాండ్లు,రాజేష్ చౌహన్, రామకృష్ణ, వివేకానంద, సద్దాం, సయ్యద్, నర్సింలు, తాహెర్ మండలాధ్యక్షులు, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి, ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు,బొడ్డ అంజయ్య, జీవన్, మేకల శ్రీనివాస్, అవుసలి విఠల్, మొగులయ్య,మహేష్, బమ్మయ్య, శెట్టి శంకర్,దారం శేకర్, వీర్ శెట్టి, మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలి

## వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి: ఎంపీడీఓ ఉమాదేవి

## యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ




**గుమ్మడిదల జనవరి 6 (సిరిన్యూస్ )** గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక వాడ లో మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా బొంతపల్లి కమాన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు ఈ సందర్భంగా మండల ఎంపిడిఓ ఉమాదేవి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ యువత మద్యం, గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. స్వామి వివేకానంద స్ఫూర్తి తో ముందుకు సాగాలని అన్నారు. జానపద కళాకారుల గీతాలతో ఆలపించారు. యువజన సంఘాల నాయకులు జనచైతన్య కళా సంస్థ నాయకులు వి.ఎం.ఎల్లయ్య, మంద భాస్కర్ రెడ్డి, చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, సరెడ్డిగారి బిక్షపతి రెడ్డి, కళాకారులు రవి, శ్రీకాంత్, కృష్ణ పాండు, యువజన నాయకులు, యం.ప్రసాద్, విష్ణు వర్ధన్, సుదర్శన్, యం. రమేష్, రవి, బొంతపల్లి నూతన హమాలీ సంఘము నాయకులు,కృష్ణ, శ్రీకాంత్, దాసు, ఏడుకొండలు, శేకర్, ఈశ్వర్ యువకులు పాల్గొన్నారు.

### మానవ మనుగడ కోసం

# పశు సంపద పెంచాలి

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 6 సిరి న్యూస్** మనవ మనుగడకు పాడి పశువుల పాలు చాలా ముఖ్యం జనాభా పెరుగుతుంది.. కానీ పశు సంపద తగ్గుతుంది. దీని వల్ల మనకు నాణ్యమైన పాలు దొరకడంలేదు. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.అందుకే ప్రతి వ్యవసాయ రైతు పంటకు తోడు ఒక పాడి పశువు పెంచుకోవాలని మాజీ శాసన సభ్యులు భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో కల్హేర్ మండలం ఖానాపూర్ (కే) గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో పాడి పశువుల వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ మండ లం పశువైద్యాధికారి డాక్టర్ గీతా. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి. వి.ఏ. జగదీష్. నారాయణ. గోపాల మిత్రలు ఏస్ సంతోష్, జి. శ్రీనివాస్, జి.సాయిలు, ఏ. సాయిలు, సి.హెచ్. మల్లేశం పాడి రైతులు పాల్గొన్నారు.

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 6 సిరి న్యూస్** కృష్ణాపూర్ గ్రామానికి చెందిన సాయిరాం మనుమని నామకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ జెడ్పీటిసి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు మోహన్ సాగర్, చంద్రప్ప స్వామి, సాయిలు, లక్ష్మణ్ సాగర్, దాడే ఎల్లయ్య,సెక్రెటరీ పవన్, రిటైర్డ్ హెచ్ఎం అంజయ్య తదితరులు ఉన్నారు.

# వెల్మకన్నలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ



**కౌడిపల్లి జనవరి 6 (సిరి న్యూస్ )** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో సోమవారంగ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీలకు 2023-2024 సంవత్సరానికి సంబంధించి గ్రామంలో జరిగిన పనులకు ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,, డీ ఆర్ పీ బాల కృష్ణ , ఏ పీ ఓ పుణ్యరాజు, టి ఏ హీరాలాల్, ఫీల్డ్ అసిస్టెంట్ , డా,, శివకుమార్, కారోబార్ కైల నాగభూషణం, మాజీ వార్డ్ సభ్యులు, ఏఎన్ఎం లు, అంగన్ వాడీ టీచర్ లు, ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- క్షతగాత్రులు వైద్య సేవలు అందించాలి
- ఆస్పత్రి చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- ఆస్పత్రి రికార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- 108 అంబులెన్స్ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే



**చేగుంట, జనవరి 6 (సిరి న్యూస్:)** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమ వారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రవికు మార్ ఆధ్వర్యంలో 108 అంబు లెన్స్ పచ్చ జెండా ఊపి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తన చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలన్నారు ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రి చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు 44 జాతీయ రహదారిపై ఆస్పత్రి ఉన్నందున పలు గ్రామాల నుంచి రోగులు వస్తుంటారని ప్రమాదాలు జరిగి క్షతగాత్రులు వస్తున్నందున వారందరికీ వైద్య సేవలు అందించాలని సూచించారు ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్నదని డాక్టర్ రవికుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ఎంపీడీవో ఆనంద్. ఎమ్మార్వో కరీ. మాజీఎంపీపీ సబిత. మాజీ జెడ్పిటిసి బాణాపురం కృష్ణా రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులులు బాబు. ఆకుల మల్లేశం గౌడ్. విష్ణువర్ధ న్ రెడ్డి.భూపతి రాజు. ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు గజం చంద్రం మృతి

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**రామయంపేట జనవరి 6 సిరి న్యూస్:** మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గజం చంద్రం గత శనివారం తన వ్యవసాయ పొలం వద్ద పనులు చేస్తూ ప్రమాదవశాత్తు పొలంలో పడి మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం రోజు గజం చంద్రం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చంద్రం గతంలో క్రియాశీలకంగా పని చేశాడని తెలిపారు. ఆ కుటుంబ సభ్యులకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న గట్టు కవిత బాధిత కుటుంబానికి సీఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.ఆయన వెంట రామాయంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాత రావు,పల్లె రామచంద్రం గౌడ్,రమేష్ రెడ్డి అల్లాడి వెంకటేష్, వినయ్ సాగర్, విప్లవ్ కుమార్, విద్యాసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిన్న సహదేవ్, వెంకట్ గౌడ్,రామచంద్రం,భూ కరుణ కుమారస్వామి తదితరులు ఉన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**పెద్ద శంకరంపేట, జనవరి 6 (సిరి న్యూస్ )** పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తపస్ ఉపాధ్యాయ సంఘం 2025 సంవత్సర నూతన క్యాలెండర్, డైరీ నీ సోమవారం సాయంత్రం మండల విద్యాధికారి డి వెంకటేశం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ జాతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పంచ పరివర్తనను క్యాలెండర్లో ప్రచురించడం జరిగిందని వివరించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, విట్టల్, విజయ్ కుమార్, తపస్ మండల ప్రధాన కార్యదర్శి కాన్షీరామ్ జాదవ్, ఉపాధ్యాయులు సుధీర్, రాధిక, భారతి, ప్రవీణ్ కుమార్, అనిత, అశ్విని, మారుతి, సిద్ధిరాములు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై

# అలసత్వం వద్దు

- ప్రజా సమస్యల పరిష్కార దిశగా పని చేయాలి
- జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి, జనవరి 6 (సిరి న్యూస్)** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం వద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి సోమవారం నాడు ప్రజావాణిలో వచ్చిన 61 ఫిర్యాదులను స్వీకరించారు. అయన మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అర్జీలు పెండింగ్లో లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ఆయా మండలాలలో ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.

# నేడు రామాయంపేట పట్టణ స్వచ్ఛంద బంద్



**రామయంపేట జనవరి 6 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో నేడు మంగళవారం వాణిజ్య వ్యాపార సంస్థలు పట్టణ స్వచ్ఛంద బంద్కు పిలుపునిచ్చాయి.ఈ సందర్భంగా వాణిజ్య వ్యాపార సంస్థలు ప్రజలు మాట్లాడుతూ మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో రామాయంపేట పట్టణం నుండి అంతకు ముందు నియోజకవర్గం పోయిందన్నారు. అలాగే గతంలో రెవెన్యూ డివిజన్ కూడా ఏర్పాటు కాలేదన్నారు. రామాయంపేటలో 80 శాతం బస్సులు పట్టణంలోనికి రాకుండా కొత్తగా ఈ బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగితే సిద్దిపేట నుండి మెదక్ వెళ్లే బస్సులు పట్టణంలోకి పూర్తిగా రాకుండా పోతాయన్నారు.కాబట్టి బైపాస్ రోడ్డు నిర్మాణం కాకుండా ఊరిలో నుండి పాత రోడ్డు ద్వారా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి తెలియజేస్తూ పట్టణ స్వచ్ఛంద బంద్కు పిలుపునిస్తున్నట్లు దీనికి పట్టణప్రజలు వాణిజ్యవ్యాపార సంస్థలు సహకరించాలని వారు కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మల్లారెడ్డి



**మనోహరాబాద్, జనవరి 6 (సిరి న్యూస్)** ఆర్ఎస్ పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మండలంలోని కాళ్ళ కల్ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు మమ్మద్ జాకీర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిటుకుల మైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డిగా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు నవీన్ , నాయకులు ఎరుకల నరసింహ, మండల మైనార్టీ అధ్యక్షులు జావిద్ పాషా ,ఇర్ఫాన్, దండు రమేష్ ముదిరాజ్, కనిగిరి అమరేందర్, కనిగిరి నరసింహ, ఇస్తారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.ఫోటో. కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ నాయకునికి కండువా కప్పి న మైపాల్ రెడ్డి.

## అనాథ చిన్నారుల సంక్షేమం కోసం

# ప్రతి ఒక్కరు పాటుపడాలి

- బేతని సంరక్షణ అనాథ ఆశ్రమంలో ప్రపంచ అనాథల దినోత్సవం
- కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు,పంపిణీ చేసిన సూర్యం చౌహాన్



**శివ్వంపేట జనవరి 06 (సిరి న్యూస్)** ప్రపంచ అనాధల దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం మగ్దూంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బేతని సంరక్షణ అనాధ చిన్నారుల ఆశ్రమంలో అనాధ చిన్నారులకు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు,పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నాడు నిర్వహించారు.ఈ కార్యక్రమం నర్సాపూర్ నియోజకవర్గ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం. సూర్యం చౌహాన్ కుటుంబ సమేతంగా హాజరై నిర్వహించారు. బేతని సంరక్షణ అనాధ ఆశ్రమంలో ఉన్న అనాధలు,చిన్నారులు,వృద్ధులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ చప్పట్లతో సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమం ఇంచార్జ్ కర్మల్. ఆశ్రమం డైరెక్టర్ సాజి వర్గీస్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పద్మ దేవేందర్ రెడ్డికి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన శివ్వంపేట మండల బీఆర్ఎస్ ముఖ్యనేతలు



**శివ్వంపేట జనవరి 06 (సిరి న్యూస్)** మెదక్ మాజీ శాసనసభ్యులురాలు, ప్రస్తుత జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నాడు శివ్వంపేట మండలానికి చెందిన ముఖ్య నేతలు హైదరాబాద్ నగరంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సోమవారం నాడు పద్మాదేవేందర్రెడ్డి జన్మదినం కావడంతో శివ్వంపేట మండల మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు వై.రమణ గౌడ్, ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి ,తదితరులు పద్మాదేవేందర్ని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎంపీపీ మాజీ అధ్యక్షులు హరికృష్ణ.మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్,ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి,ముఖ్య నేతలు కావడంతో ఆమె కాసేపు వారితో మాట్లాడారు,

# సెల్‌ఫోన్ల అందజేత



**చేగుంట, జనవరి 6(సిరి న్యూస్)** చేగుంట మండలం కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సోమవారం సిఇఐఆర్ పోర్టల్ ద్వారా చోరీకి గురైన ఐదు స్మార్ట్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేసినట్లు చేగుంట ఎస్సై జి.చైతన్య కుమార్రెడ్డి తెలి పారు. ఈ విషయంలో కర్తవ్య నిర్వహణలో బాద్యతగా పని చేసినందుకు కానిస్టేబుల్ జి, భాస్కర్ ను అభినందించారు.

## మా భూములను అధికారులు

# సర్వే చేయడం లేదు

### బ్యాంకు అధికారులు లోన్లు ఇవ్వడం లేదు న్యాంతాబాద్ గ్రామస్తుల ఆవేదన



**సంగారెడ్డి, జనవరి 6 (సిరి న్యూస్)** ప్రజావాణిలో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు న్యాల్కల్ మండలం, న్యాంతాబాద్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో వారి గోడును వెలిబుచ్చారు. నిమ్స్ పేరు చెప్పుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిజినెస్ చేస్తున్నారని మాకు సంబంధించిన భూములకు అధికారులు, సర్వే చేయకపోవడం మా యొక్క భూములు అందుబాటులో చూపించకపోవడం, చాలా బాధగా ఉందని, ఎన్ని సార్లు జైరాబాద్ ఆర్డీవో కి చెప్పినా కూడా ఏదైనా ఉంటే కలెక్టర్కి చెప్పుకోండి అని పట్లోళ్ల సంగం బసంత్ రావు, గ్రామానికి చెందిన మరికొందరు వారి బాధను వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులు చాలా ఇబ్బందులు పెడుతున్నారని లోన్లు ఇవ్వడం లేదని, మీ భూమిపై ఎలాంటి లోన్ ఇవ్వడానికి కుదరదని బ్యాంకు వాళ్లు చెప్పడంతో న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నామని మా గ్రామంలో ఎవరికీ కూడా రెండు లక్షల రుణమాఫీ జరగలేదని సుమారుగా 80 మంది రైతులు రుణమాఫీ కాని వారు ఉన్నారని మాగోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని అధికారులు ప్రభుత్వం మమ్మల్ని మోసం చేస్తున్నారని, అధికారులు కూడా మాకు సహకరించకపోగా కనీస సమాచారం ఇవ్వడం లేదని , పాత్రికేయులతో చెప్పడం జరిగింది.

## వాసవీ క్లబ్ బుద్ధపూర్ణిమ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**సంగారెడ్డి, జనవరి 6 (సిరి న్యూస్)** హైదరాబాద్ హిమాయత్ నగర్ లో సోమవారం వాసవీ క్లబ్ బుద్ధపూర్ణిమ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్స వం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టీ పుల్ వి ఎన్, డా.పుల్లూరి ప్రకాష్ అంతర్జాతీయ స్థాయిలో వాసవి క్లబ్బులు అంది స్తున్న సేవా కార్యక్రమలను వివరిస్తూ.. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు గత సంవత్సరము దాదాపు 70 కోట్ల సేవా కార్యక్రమాలు చేసామని తెలిపారు. ఈ సంవత్సరం మరిన్ని సేవాకార్యక్రమాలు అంతర్జాతీయ స్థాయిలో చేస్తున్నట్టు తెలి పారు. ఈసందర్భంగా వాసవీ క్లబ్ బుద్ధపూర్ణిమ అధ్యక్షునిగా వియన్,మ్యడం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మంచి కొండ రఘుకుమార్, కోశాధికారిగా ఎన్.ఆర్.మురళీకృష్ణ లచే జిల్లా గవర్నర్ వి ఎన్, ఇరుకుళ్ల ప్రదీప్ కుమార్ , ప్రమా ణ స్వీకారం చేయించారు. వైస్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, కేబినెట్ సెక్రటరీ వనం నరేందర్, రీజియన్ చైర్మన్ కందుకూరి రమేష్ గుప్తా, వ్యవస్థాపక అధ్యక్షుడు బొజ్జా మధుసూధన్, జోన్ చైర్మన్ ప్రొద్దుటూరి వీరభద్రుడు, జిల్లా ఇంచార్జీ చిలమకూరి నరేంద్ర, తధితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రి వితరణ

### జడ్‌పిహెచ్‌ఎస్ పోతిరెడ్డి విద్యార్థులకు అందజేసిన ఎల్ఐసి ఆఫీసర్స్ అసోసియేషన్




**సంగారెడ్డి జనవరి 6 (సిరి న్యూస్)** ఎల్ఐసి ఆఫీసర్స్ అసోసియేషన్ ఫౌండేషన్ డే సందర్భంగా సంగారెడ్డి లోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శాఖ క్లాస్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక పోతిరెడ్డిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి ప్రకాష్, మాట్లాడుతూ అసోసియేషన్ ఫౌండేషన్ డే సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక సేవా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఎల్ఐసి బ్రాంచి మేనేజరు మారుతి రావు, మాట్లాడుతూ సేవకు మారుపేరుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అందరికి అందుబాటులో ఉంటూ ఆదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ,సతీష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హెచ్ ఎన్ ఎన్ ఓ గీత , వ్యాయమ ఉపాధ్యాయులు ,పాండు జ్యోతిర్మయి, ఉపాధ్యాయ బృందం., తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్ లో ప్రార్థన మందిరం

### ప్రారంభించిన చింత సాయినాథ్




**సంగారెడ్డి టౌన్, జనవరి 6(సిరిన్యూస్)** కొండాపూర్ మండలం అలియాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ సోమవారం ప్రారంభించారు. పాస్టర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి కమిటీ సభ్యులు చింత సాయినాథ్ ని శాలువాతో సన్మానించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్, పాస్టర్ జేబరాజ్, ప్రభుదాస్ ,గోవర్దన్ రెడ్డి, పెంటయ్య, రవి చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొల్లూర్ కౌన్సిలర్ మయూరి రాజుగౌడ్ ఆధ్వర్యంలో

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ



- కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ
- భక్తజన సంద్రంతో అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన కొల్లూరు గ్రామం
- ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్
- భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు
- భక్త సంద్రంలో ముంచిన భజన గీతాలహరి

**రామచంద్రాపురం, జనవరి 6 (సిరి న్యూస్) :**

స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణుఘోషతో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామం మార్మోగింది. కొల్లూరు కౌన్సిలర్ మయూరి రాజుగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అధ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ అరుణ్ గురు స్వామి కరకములచే ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.









# వైభవంగా వైకుంఠపుర రథయాత్ర

- ధనుర్మాసంలో రథయాత్ర ప్రత్యేకం - అలరించిన భక్తుల కోలాటం, ఆటలు - హరినామ స్మరణతో మారుమ్రోగిన పట్టణం - పాల్గొన్న వేలాది మంది భక్తులు







సంగారెడ్డి టౌన్, జనవరి 6 (సిరి న్యూస్) : ఇల వైకుంఠపురంగా వెలుగొందుతున్న సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురం వేంకటేశ్వర స్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది...హరి నామ స్మరణతో పట్టణమంతా దద్దరిల్లి పోయింది. భక్తుల భజనలు, కోలాటాలతో సందడి నెలకొంది. ధనుర్మాసం సందర్భంగా ప్రతియేడు నిర్వహించే రథయాత్రలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని తరిస్తున్నారు. ధనుర్మాసంలో భక్తులు తెల్లవారు జామునే శ్రీ మహావిష్ణు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే సంగారెడ్డి పట్టణంలో వైకుంఠపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. కాగా వైకుంఠ రథయాత్ర సోమవారం సంగారెడ్డి చౌరస్తా నుంచి ప్రారంభమైంది. మంగళవారం అనంతపురం వరకు రథయాత్ర కొనసాగుతుంది. రథయాత్రలో భాగంగా సంగారెడ్డి పట్టణవాసులు వైకుంఠపురం రథయాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలతో భజనలు, ఆటలు, పాటలు, కోలాటాలు, రంగురంగుల ముగ్గులు వేస్తూ రథయాత్ర కొనసాగింది. ప్రత్యేకంగా అలంకరించిన వైకుంఠపుర నాధుడి రథయాత్ర చూడడానికి సంగారెడ్డి పట్టణవాసులు రోడ్డుపైకి రావడంతో ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగింది. పోలీసులు వాహనాలను డైవర్షన్ చేసి ఇబ్బందులు కలగకుండా చూశారు.









# ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం

- ఏమైనా ఆస్పత్రిలో సమస్యలుంటే చెప్పండి..
- వైద్య ఆరోగ్య శాఖమంత్రి దృష్టికి తీసుకెళ్తా
- "ఖేడ్" ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్‌లో శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి




**నారాయణఖేడ్, జనవరి 6 సిరి న్యూ :** నారాయణ ఖేడ్ మున్సిపల్ పట్టణంలో గల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సోమవారం ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ కార్యక్రమంలో శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్‌లో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మనకు ఏ అవసరం ఉన్న మన తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మనకు ఏది అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. అని ఎమ్మెల్యే అన్నారు. హాస్పిటల్ లో వైద్యులు ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఎట్టి పరిస్థితుల్లో అయిన ఈ హాస్పిటల్లోనే మెరుగైన వైద్యసేవలు అందించాలని ఒకవేళ ఇక్కడ కానీ యెడల వేరే హాస్పిటల్లో గాని ప్రైవేట్ హాస్పిటల్ లో గాని రిఫర్ చేయాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హాస్పిటల్ వైద్య సిబ్బందిలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, హాస్పిటల్ సుపరిండెంట్ రమేష్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్,వివేకానంద కౌన్సిలర్, తహేర్ మండల అధ్యక్షులు, పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు,శంకర్ ముదిరాజ్,వెంకట్ రావు,జ్ఞనోభా రావు పాటిల్, దిల్ దర్ ఖాన్ సాబ్,అమృత్,అర్జున్ మాజీ ఎంపీటీసీ,నర్సింలు, హాస్పిటల్ వైద్య సిబ్బందీ తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ల జాబితా విడుదల

- జిల్లా వ్యాప్తంగా మొత్తం 4,51,225 ఓటర్లు
- కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

**మెదక్ ప్రతినిధి, జనవరి 6 సిరి న్యూస్ :** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక సవరణ 2025 లో భాగంగా జిల్లా పరిధిలోని 34-మెదక్, 37-నర్సాపూర్ , అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం నాడు విడుదల చేశారు. అందులో భాగంగా మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 278 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1,04917 మంది పురుషులు, 1,15987 మంది మహిళలు, 04 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 220908 సాధారణ ఓటర్లు ఉన్నారని తెలిపారు. నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1,11611మంది పురుషులు, 118701 మంది మహిళలు, 05 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,30317 సాధారణ ఓటర్లు ఉన్నారని తెలిపారు. మొత్తం జిల్లావారీగా 216528 మంది పురుషులు, 234688 మంది మహిళలు, 09 మంది థర్డ్ జెండర్ కలిపి 451225 సాధారణ ఓటర్లు ఉన్నారని వెల్లడించారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల ప్రకారం పై ఓటర్ల జాబితాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో



ఈఆర్‌వో కార్యాలయాల్లో, AERO తహసీల్దార్ కార్యాలయాల్లో, అలాగే జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంలో ప్రచురించారు. ఓటర్లు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందని ధృవీకరించుకోవాలని లేదా ఏవైనా పొరపాట్లు మార్పులు అవసరమైతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని లేదా అధికారిక ఎన్నికల వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలి

- ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి కోమటిరెడ్డి రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చాలి
- జేఏసీ చైర్మన్ వకుళ భరణం నరసయ్య పంతులు



**చేర్యాల, జనవరి 6 సిరి న్యూస్ :** చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని గత కొంతకాలంగా ఎన్నో పోరాటాలు నిర్వహిస్తున్నామని రెవెన్యూ డివిజన్ అయ్యేంతవరకు తమ ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తామనిచేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ కమిటీ చైర్మన్ వకుళ నరసయ్య అన్నారు. సోమవారం చేర్యాల నుండి సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం వరకు సుమారు 80 వాహనాలలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా చేర్యాల రెవిన్యూ డివిజన్ కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ కావాలని వాదించినప్పటికీ ఇప్పటివరకు క్లారిటీ ఇవ్వకపోవడం సమంజసం కాదని అన్నారు. గతంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం ధర్నా నిర్వహిస్తున్నప్పుడు ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా పాల్గొని మాట ఇచ్చారని తర్వాత నిండు సభలో ముఖ్యమంత్రి కూడా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని ఆయన అన్నారు., ఇరువురు తమ హామీని నిలబెట్టుకోవాలని కోరారు.సిద్దిపేట జిల్లాలో ఉండి రెవెన్యూ డివిజన్ పాత జిల్లాలో ఉండడం వలన అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. అన్ని పార్టీల నాయకులతో కలుపుకొని ఐక్య ఉద్యమాలను నిర్వహిస్తున్నామని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకుంటే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మున్సిపల్ చైర్మన్ వంగ స్వరూప రాణి,ఆముదాల మల్లారెడ్డి, బి ఆర్ ఎస్ బొంగు రాజేందర్, బాల్ నరసయ్య, యాదగిరి,బీజేపీ బూర్గు సురేష్,టీడీపీ బొగ్గు రాజు,అఖిల పక్ష నాయకులు మంద యాదగిరి, కరుణాకర్, మల్లేశం, కిషన్, సిద్దప్ప,సంతోష్ ఆయా పార్టీలు,ప్రజాసంఘాల నాయకులు, వివిధ యూనియన్స్ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, చేర్యాల పరిధిలోనీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేని నిర్మాణాలు కూల్చివేత

**బొల్లారం జనవరి 6 (సిరి న్యూస్)** బొల్లారం పారిశ్రామిక వాడలోని సర్వేనెంబర్ 81, 84 లలో అక్రమంగా నిర్మించిన షెడ్డును మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సోమవారం జెసిబి సహాయంతో కూల్చివేశారు. అక్రమంగా నిర్మాణాలను చేపడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్ కుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**చేగుంట, జనవరి 6 ( సిరిన్యూస్)** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నాగసాన్పల్లి గ్రామానికి చెందిన జింక కృష్ణ (45) గత 15 సంవత్సరాల క్రితం దాతర్ పల్లి గ్రామానికి చెందిన అనిత తో వివాహమైనది , జింక కృష్ణ తాగుడుకు బానిసై తరచు తన భార్యతో సంసార విషయంలో గొడవ పడేవాడు. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. వీరి సంసార విషయంలోన గొడ వల వలన మృతుడు జింక కృష్ణ తీవ్ర మనస్తాపానికి గురై ఫ్యాన్ కు ఉరివేసుకొని మరణించాడు, అన్న జింక ముత్యాలు ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## కుంగుతున్న కల్వర్టు.. పొంచి ఉన్న ప్రమాదం..

### తీవ్ర ఇబ్బంది పడుతున్న వాహనదారులు

**చౌటకూర్, జనవరి 6 సిరి న్యూస్ :** కొద్ది రోజులుగా చౌటకుర్ మండల్ పరిధిలోని తాడ్ దాన్ పల్లి సింధూర వెంచర్ వద్ద ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్న కల్వర్టు కుంగిపోయింది ఫలితంగా వాహనదారులు భయపడుతూ కల్వర్టు దాటాల్సిన పరిస్థితి నెలకొంది పుల్కల్ మండల్ కు రోజు ఎమ్మార్వో ఎంపీడీవో మండల అధికారులు అందరూ ఇలానే వెళ్తారు వాళ్లకు కనబడడం లేదా సింగూర్ ప్రాజెక్ట్ పర్యాటక కేంద్రానికి కూడా ఎన్నో కార్లు హైదరాబాద్ నుండి వస్తూ ఉంటారు కల్వర్టు వలన టు వీలర్ వాళ్లయితే కల్వర్టు రాగానే స్లో చేయకుంటే వెనకాల కూర్చున్న వాళ్లు పడిపోవడం జరుగుతుందని వాహనాల ఎక్సెల్ కమాన్ పట్టిలు డ్యామేజ్ అవుతున్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్వర్టు బాగు చేయాలని వాహనదారులు అంటున్నారు.



- జాతరలు, ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిభింబిస్తాయి
- తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి
- నీలం మధు ముదిరాజ్



# మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**పటాన్‌చెరు, జనవరి 6 సిరి న్యూస్ :** మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్చెరు మండలం పోచారం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భీక్షపతి, కిష్టయ్య, నాగభూషణం, మల్లేష్, సత్తయ్య, దేవరాజ్, రవి, భద్రయ్య, నవీన్,మధు, ప్రవీణ్, జాతర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి

- ఎలాంటి పొరపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- జిల్లాలోని ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**సంగారెడ్డి, జనవరి 6 సిరి న్యూస్** జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పై అధికారులతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే పగడ్బందీగా నిర్వహించాలని మండల అధికారులను ఆదేశించారు .సొంత స్థలం ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యాతా క్రమంలో మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాలలో జరుగుతున్న సర్వే పైన మండల అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు . అర్హులైన నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి విడత లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి సర్వే జరుపుతున్నట్లు తెలిపారు. సర్వేలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి , ఇండ్లు కూలిపోయిన వారికి, ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనింగ్ కలెక్టర్. మనోజ్ హౌసింగ్ పీడీ. చలపతి, జెడ్పి సీఈవో జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది

- సర్పంచులకు బిల్లులను ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు
- మాజీ సీఎం కేసీఆర్ కలిసి సమస్యలను వివరించిన చిన్న శంకరం పేట బిఆర్ఎస్ నాయకులు

**చిన్నశంకరంపేట, జనవరి 6 సిరి న్యూస్ :** చిన్న శంకరం పేట మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ అధ్వానంగా తయారైందని, పనులు చేసిన సర్పంచులకు బిల్లులను ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని వారు మాజీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వీరి వెంట కాజాపూర్ మాజీ ఎంపీటీసీ బాచుపల్లి యాదగిరి తదితర టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జనవరి 6 సిరి న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంను రాజకీయంగా ఇబ్బంది పెడుతూ ఒకే ఎజెండా కలిగిన బిజెపి - బిఆర్ఎస్ దొందు దొందే అని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రాధాన్యత పథకాలు కల్పిస్తున్నామని.. ఈ మేరకు తెలంగాణ రైతులకు గత ఎన్నికల హామీ మేరకు రైతు భరోసా.. భూమిలేని పేదలకు 12వేలు.. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు జనవరి 26 నుండి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్.. 500 కి గ్యాస్.. 5 లక్షల ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు.. 2 లక్షల రైతు రుణమాఫీ.. గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు పెంచడం అలాగే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రాబోయే రోజులలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.. పైగా సుమారు 40వేల కోట్లు బకాయిలు పెండింగ్ లో పెట్టారని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తున్న బిజెపి నిర్వాకం వల్లే రైతు సంఘం నాయకుడు దల్జీర్ సింగ్ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో సన్న వడ్లకు 500 బోనస్.. 2 లక్షల రుణమాఫీ అమలు చేశారా అని ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితులపై అనేక సందర్భాలలో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరమని ఏనాడు పట్టించుకోలేదని పైన పటారం..లోన లొటారం అన్న విధంగా వ్యవహరించారని మండిపడ్డారు. బిజెపి కిషన్ రెడ్డి, బండి సంజయ్ బిఆర్ఎస్ కేటీఆర్ ఒకే స్వరంతో మాట్లాడుతున్నారని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకొని అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్త తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, కౌన్సిలర్లు వల్లపు రాజు, చిత్తారి పద్మ, భూక్య సరోజన, పున్న లావణ్య సది, నాయకులు అక్కు శ్రీనివాస్, చిత్తారి రవీందర్, ఎండి హసన్, బూరుగు కృష్ణస్వామి, ఏఎంసి సభ్యుల తోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ దంపతుల ఆత్మహత్య

- అనాథలుగా మారిన చిన్నారులు
- అమీన్‌పూర్‌లో విషాదచాయలు

**అమీన్‌పూర్ (పటాన్‌చెరు), జనవరి 6(సిరిన్యూస్) :** కుటుంబ కలహాలతో సాఫ్ట్‌వేర్ దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మంచిర్యాల పట్టణానికి చెందిన జంగిలి సందీప్ (36), జంగిలీ కీర్తి (34) దంపతులు కలిసి గత కొంతకాలంగా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము శ్రీరామ్ హిల్స్ కాలనీలోని అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. వీరికి మూడు సంవత్సరాల పాప, 14 నెలల బాబు ఉన్నాడు. గత కొంతకాలంగా దంపతుల మధ్య మనస్పర్థలు పెరిగి గొడవలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఆదివారం రాత్రి దంపతులు ఇద్దరు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దంపతుల ఆత్మహత్యతో పిల్లలు అనాథలుగా మిగిలారు. మృతురాలు కీర్తి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అమీన్పూర్ సిఐ నాగరాజు తెలిపారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.